స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# క్షుద్ర పూజల కలకలం- భయాందోళనలో కోట ఎస్సీ గురుకులం విద్యార్థులు





**కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 6**

కోట మండలం కోటలోని ఎస్సీ గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో అర్ధరాత్రి క్షుద్ర పూజలు కలకలం రేపుతున్నాయి.ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గురుకుల పాఠశాల క్రీడా మైదాన ప్రాంగణంలో పసుపు,కుంకుమ, నిమ్మకాయలు,కర్పూరం,కడ్డీలు, టెంకాయలు,నల్లముగ్గు తెల్లముగ్గు,కోడి వంటి వస్తువులతో భయంకరంగా బొమ్మలు చిత్రీకరించి క్షుద్ర పూజలు నిర్వహించి ఓ మహిళ వస్త్రాలను అక్కడే విడిచి వెళ్లిన ఘటన చోటు చేసుకుంది.విద్యార్థులు నిత్యం ఆటలు ఆడుకునే క్రీడా మైదానంలో క్షుద్ర పూజలు చేసి ఉండడంతో ఎస్సీ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆ భయంకర చిత్రాలను చూసి భయాందోళనకు గురవుతున్నారు.విద్యార్థులు ఆటలాడుకునే ప్రదేశంలో ఇలాంటి భయంకరమైన క్షుద్ర పూజలు చేయడంపై విద్యార్థులు అటు పైగా వెళ్లే గ్రామస్తులు భయాందోళనకు గురై ఆందోళన చేతుందుతున్నారు

# "ఆదర్శ పాలన""బిజెపి"తోనే సాధ్యం

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మొద్దుశ్రీనివాసులు

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 6**

దేశంలో బిజెపితోనే ఆదర్శ పాలన సాధ్యమవుతుందని ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అక్షరాల నిరూపించాడని జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మొద్దుశ్రీనివాసులు పేర్కొన్నారు.ఆదివారంమండల బిజెపి ఉపాధ్యక్షులు పర్వత అనిల్ ఆధ్వర్యంలో బిజెపిఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారునరుకూరుముంగల దొపొట్లపూడి.వరిగొండఈదూరు సాలిపేటగ్రామాలలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు మొద్దుశ్రీనివాసులు మాట్లాడుతూ1980లో అటల్ బిహారీ వాజ్పాయ్ ఎల్కే అద్వానీ మురళీ మనోహర్ జోషి పార్టీని స్థాపించినట్లు తెలిపారు 1985లో పార్లమెంటుకు ఏపీ నుంచి ఒకరు గుజరాత్ నుంచి మరొకరు గెలుపొందారని ఆ తర్వాత ఎల్కే అద్వానీ ఆధ్వర్యంలో రథయాత్ర ప్రజలను ఆకర్షించిందన్నారు అంచెలం చెలుగా పార్టీ ఎదిగి దేశంలో అధికారంలోకి రావడం జరిగింద``న్నారు.ప్రధాని నరేంద్ర మోడీ మూడుసార్లు ముచ్చటగా గెలిచి మాజీ ప్రధాని జోహార్ లాల్ నెహ్రూ తో పోటీపడ్డారని తెలిపారు.బిజెపి ద్వారా అందుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామస్థాయి నుంచి ప్రజలకు వివరించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పర్వత అనిల్ ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి దాసరి హేమంత్ కుమార్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టేటి రవిచంద్ర మాజీ సర్పంచ్ చిట్టేటి కవిత ఎస్సి మోర్చా అధ్యక్షులు ఏ ప్రణయ్ సీనియర్ నేతలువేళ పాలెంశ్రీనివాసులరెడ్డి ఆగస్టు రెడ్డి దయాకర్ రెడ్డి కామిరెడ్డి వెంకురెడ్డి తుళ్లూరు జనార్ధనఇరగ రాజుబుజ్జయ్య దాసరి గోపాల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు పద్మ యువ మోర్చా అధ్యక్షులు పామంజిశీను కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ప్రసన్న రెడ్డి తదితరులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు





# ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి జన్మదినం పురస్కరించుకొని ఘనంగా ప్రారంభమైన పార్లమెంట్ స్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్

- ఎంపీ విపిఆర్ గారి జన్మదినం సందర్భంగా టోర్నమెంట్ నిర్వహిస్తున్న డా.అర్జున్‌రెడ్డి యూత్
- క్రీడాజ్యోతి వెలిగించి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఏఎస్పీ సౌజన్య.
- విపిఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలతో పాటు క్రీడలను ప్రోత్సహించడం హర్షణీయం
- నెల్లూరు పార్లమెంట్ స్థాయిలో పాల్గొననున్న 56 జట్లు



**కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 6:**

నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వి పి ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో డాక్టర్ అర్జున్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. కోవూరు నియోజకవర్గం బుచ్చిరెడ్డిపాళెం మండలం దామరమడుగు లో ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్‌ను ఏఎస్పీ సౌజన్య క్రీడా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం మైదానంలో అడిషనల్ ఎస్పీ సౌజన్య గారు బ్యాటింగ్ చేసి క్రీడాకారులలో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ సౌజన్య గారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా యువత సన్మార్గంలో నడిచేందుకు తోడ్పడతాయన్నారు. గ్రామీణ క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తిని నింపేలా ప్రోత్సహిస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మరియు విపిఆర్ ఫౌండేషన్ సేవలను ఆమె కొనియాడారు. ఇలాంటి క్రీడా పోటీలు మరిన్ని జరగాలని ఆమె ఆకాంక్షించారు. నెల్లూరు రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ క్రీడలు యువతలో సమిష్టితత్వాన్ని పెంపొందిస్తాయని, విపిఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలతో పాటు క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమని ప్రశంసించారు. వీ పీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ అర్జున్ రెడ్డి యూత్ చేపట్టిన ఈ భారీ క్రీడా వేడుక పట్ల జిల్లా యువత హర్షం వ్యక్తం చేస్తోంది. అన్ని వసతులతో అద్భుతమైన ఏర్పాట్ల మధ్య, ఏప్రిల్ 6 నుండి 19వ తేదీ వరకు జరిగే ఈ టో ర్నమెంట్‌లో నెల్లూరు, కోవూరు, ఆత్మకూరు, కావలి, కందుకూరు, నెల్లూరు సిటీ, రూరల్, మరియు ఉదయగిరి నియోజకవర్గాల ను ండి మొత్తం 56 జట్లు తలపడుతున్నాయి. విజేతకు ప్రథమ బహు మతి 1 లక్ష రూపాయలు, ద్వితీయ బహుమతి 75 వేలు, తృతీయ బహుమతిగా 50 వేలు, నాల్గవ బహుమతిగా 25 వేల రూ పాయలు అందజేయనున్నారు. బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్ మరియు మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్‌లకు 10 వేల రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహకం అందించనున్నారు.ఈ కార్యక్రమ ంలో చైర్ పర్సన్ మోర్ల సుప్రజ,టిడిపి సీనియర్ నాయకులు కో డూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బుచ్చిరెడ్డిపాళెం మండల రూరల్ టిడిపి అధ్యక్షులు బెజవాడ జగదీష్, టౌన్ అ ధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, అగ్రికల్చర్ బ్యాంక్ చైర్మన్ ఏటూరు శివరామ కృష్ణారెడ్డి, రాష్ట్ర చేనేత సంఘ నాయకులు కె వి శేష య్య, నీటి సంఘం అధ్యక్షులు హరికృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు వింజం రామనాయుడు, టంగుటూరు మల్లారెడ్డి, జొన్నవాడ టెంపుల్ మాజీ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం, లక్ష్మీ కాంతమ్మ, షేక్ పర్వీన్ లతో పా టు పెద్ద సంఖ్యలో యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# కొసనా రమణమ్మ కుటుంబానికి మద్దాలి చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



**కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 6**

కోట మండలంలోని కోట గమల్లపాలెంలో ఉం టున్న కొసనా రమణమ్మ ఇటీవల చనిపోయినందున వారి కుటుంబానికి మద్దాలి చారిటబుల్ ట్రస్ట్ తరపున సోమవారం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ 2026 సంవత్సరం జనవరి ఒకటవ తేదీ నుండి మద్దాలి సర్వోత్తమ రెడ్డి ద్వారా తామంతా సభ్యులుగా ట్రస్ట్ ప్రారంభించడం జరిగిందని,ఈ ట్రస్ట్ ద్వారా ప్రస్తుతానికి కోట పంచాయతీ పరిధిలో ఎవరైనా పేద కుటుంబాల్లో వ్యక్తి చనిపోతే 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నామని తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడుతూ సేవా కార్యక్రమాలు చేపట్టే పరిధిని విస్తరిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు తీగల సురేష్ బాబు,తూపిలి రాధాకృష్ణారెడ్డి,పాలెపు సుధీర్ కుమార్ రెడ్డి,మర్రి అనీల్, బండారు క్రిష్ణయ్య,దమ్మాయి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు

# సూధనపల్లి పాఠశాలలో ఘనంగా 8 వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు



**స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 06**

కురవి మండలం లోని సుధనపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం 8వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు మరియు స్కూల్ అసిస్టెంట్ (బయోలాజికల్ సైన్స్) టీచర్ ధరావత్ వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వెంకన్న మాట్లాడుతూ 8 వ తరగతి నుండి 9వ తరగతికి వెళ్తున్న విద్యార్థులు అందరూ బాగా చదవాలని, జీవితంలో పైకి రావాలని, క్రమ శిక్షణతో నేర్చుకోవాలని ,మంచి ఉద్యోగాలు సాధించాలన్నరు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్ కుమార్, ఎండి .అంజద్ పాషా, గాండ్ల బాలరాజు,బి. సరోజ, వి.శుభ, కే.సారంగం ,ఏ.ప్రగతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎల్లమశెట్టి ధనమ్మ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# "పోరంబోకు కాలువ" "ఆక్రమణ" పై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 6**



పోరంబోకు కాలువ ఆక్రమణ పై మం డలంలోని వరిగొండ గమల్లపాలెం కాపుర స్తులు సోమవారం ప్రజా విజ్ఞప్తి సందర్భంగా రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీ నికి సంబంధించిన వివరాలివి.ఈ గ్రామాని కి సంబంధించిన బుడ్డి డ్రైన్ కాలువపోర ంబోకు స్థలాన్ని దోర్నాదుల రామచంద్ర య్యకుమారుడు వెంకట శేషయ్య ఆక్రమించి సదరు స్థలంలో గోడ కట్టారని దానివల్ల గ్రా మస్తుల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ప్రాంతంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం జరిగిందని అదేవిధంగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారని ఈ ప్రాంత గ్రామస్తుల అవసరాలకు ఈ స్థలం ఉపయోగపడుతుందని తెలిపారు.గత ప్రభుత్వంలో ఈ స్థలంపై ఆంక్షలు పెట్టాలని ప్రస్తుతం వాటిని ఉల్లంఘించి ఆక్రమణదారుడు గోడ కట్టడం జరిగిందని తెలిపారు.అధికారులు స్పందించిఆక్రమణ తొలగించి గ్రామస్తుల అభిప్రాయాన్ని మన్నించాలని విజ్ఞప్తి చేశారు

# “ఎమ్మెల్యే సోమిరెడ్డి దృష్టికి శివరాంపురం “గిరిజనుల” గోడు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 6



మండలంలోని వరకవిపూడి పంచాయతీ శివ రాంపురం గిరిజనులు సర్వేపల్లి శాసనసభ్యులు సో మిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తమ గోడుచె ప్పుకున్నారు.వారు గోడల కింద జీవిస్తూ NCC క ంపెనీ నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అం దడం లేదని మహిళలు చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసై టీ ద్వారా ఎమ్మెల్యేకు వివరించడం జరిగింది ఎమ్మె ల్యే వీరి సమస్యను సామరస్యంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు సోషల్ వర్కర్ పద్మావతి తెలిపారు తోటపల్లి గూడూరు మండలం లోని వరకవిపూడి పంచాయతీలోని శివరామపురంఎస్టీ కాలనీ లోని ఎస్టీలు గౌరవ మాజీ మంత్రివర్యులు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారిని కలిసి వారి సమస్యల గురించి వివరించడం జరిగినది. వారు నిక్ గోడ కింద ఉన్నారు. వారికి NCC కంపెనీ నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అందడం లేదు. కూలి, నాలి కూడా సరిగా దొరకడం లేదు బ్రతుకు చాలా దుర్భరంగా ఉందని. వాళ్ల గోడు వెల్లపోసుకోవడం జరిగింది. వారి బాధలను గౌరవ శాసనసభ్యులు గారు ఎంతో ఓపికతో విని , ఎంతో అభిమానం గా సాదరంగా ఆహ్వానించి, గౌరవ శాసనసభ్యులు గారు వారికి తప్పక సహాయం చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు, చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ నుంచి సోషల్ వర్కర్ పద్మావతి పాల్గొనడం జరిగింది.

# 104 సేవలను సద్వినియోగం చేసుకోండి

## వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన ముందుజాగ్రత్తలు

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ



పూతలపట్టు స్వర్ణసాగరం ఏప్రిల్ 6

పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ పేటఅగ్రహారం లో ఫ్యామిలీ డాక్టర్ పోగ్రామ్ 104 హాజరు అయి ప్రజలకు వడదెబ్బ తగులకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు సలహాలు సూచనలు సేశారు ప్రజలు 10 గంటల తర్వాత ఎట్టిపరిస్థిలో ఎవరు బైటకు వెళ్ళారాదని అదేవిదంగా సాయంత్రం 5 కు పైనే వెళ్లాలని తెలిపారు వడదెబ్బ తగిలితే శరీరం నీరసం అయి కళ్ళు తిరుగుతాయని చెమటలు ఎక్కువ పట్టి సొమ్మ్మా సెల్లి పడిపోతారని తెలిపారు నీళ్లు 5 లీటర్లు తాగాలని పళ్ళ రసాలు తాగాలని తెలిపారు రోడ్ పక్కన అమ్మే వాటిని తినకూడదు తాగకూడదు అని తెలిపారు అత్యంత అవసరం అనుకుంటే గొడుగు టోపీ ధరించి బైటకు వెళ్లాలని తెలిపారు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ మా వైద్య సిబ్బంది దగ్గర అంగన్వాడీ సెంటర్ లో అందుబాటులో వుంటాయని తెలిపారు వడదెబ్బ తగిలి ఇబ్బంది గా ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పూతలపట్టు కు వెళ్లాలని సూచించారు 108 వాహనం ఉపయోగించు కోవాలని తెలిపారు ఎవరు కూడా వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్త లు తీసుకోని సుకంగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమం లో ఎం ఎల్ హెచ్ పి సుస్మిత ఆశ లు అమ్మన్ని సుజనా 104 సిబ్బంది పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జండా ఆవిష్కరణ ఎం ప్రసాద్


పూతలపట్టు స్వర్ణసాగరం ఏప్రిల్ 6



భారతీయ జనతా పార్టీ స్థాపించి 46 సంవత్సరాలు ఆవిర్భావ భారతీయ జనతా పార్టీ జెండాను మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎం ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక పూత లపట్టులో ఘనంగా జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారులంకిపల్లి సోమశేఖర్ చౌదరి, శంకర్ నాయుడు,పలక శివ ఎం సుశీల్ కుమార్ , బాలకృష్ణ, భాస్కర్ శెట్టి మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డేవీస్ పేటలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





ఇందుకూరుపేటస్వర్ణ సాగరం ఏప్రిల్ 6

మండలం లోని డేవీస్ పేట గ్రామంలో బిజెపి ఆవిర్భావ ది నోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. బిజెపి మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జి ఆలూరు నాగవేణి,జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు పరశురాం, బిజెపి సీనియర్ నాయకులు మారు బోయిన శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొని పార్టీ జెం డాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ ప్రయోజనాలే పరమావధిగా ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదిగిందని కొని యాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అ న్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు అం త్యోదయ లక్ష్యంతో సమాజంలో చిట్టచివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ ఫలాలు అందేలా బిజెపి కృషి చేస్తోందని తెలిపారు.పార్టీ బలోపే తానికి కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపుని చ్చారు. మండల పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి బిజెపి ఎల్లప్పుడూ ముందుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం అన ంతరం మండల కమిటీ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమం లో, మండల ఉపాధ్యక్షులు నెల్లూరు శ్రీనివాసులు, కోశాధికారి ప్రసాద్, మండల యువ మోర్చ బర్రె నవీన్ కుమార్, మండల ప్రధా న కార్యదర్శి శివ ప్రసాద్, నెల్లూరు వెంకట శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బూచేపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దద్దాల



కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 06

ఒంగోలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు శ్రీ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకల్లో కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గారిని దుశ్శాలువతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ వేడుకల్లో దద్దాల నారాయణ యాదవ్ వెంట కనిగిరి నియోజకవర్గం నుండి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏప్రిల్ 12న కనిగిరి మోడల్ స్కూల్ లో ఆరో తరగతి ప్రవేశ పరీక్ష

## ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి తులసి




కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 06

కనిగిరి నియోజకవర్గంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు ఈనెల 12న ఆరో తరగతిలో చేరేందుకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు డాక్టర్ పద్మావతి తులసి తెలిపారు ఈ పరీక్ష ఆదివారం ఉదయం 10 గంట లకు ప్రారంభమవుతుందని పరీక్ష రాసే విద్యార్థిని వి ద్యార్థులు అరగంట ముందుగానే పాఠశాల ఆవ రణలోకి చేరుకొని మీకు కేటాయించిన రూములను చూసుకోవాలని సూచించారు మీ పరీక్షకు సంబంధి ంచిన హాల్ టికెట్లు వెబ్సైట్లో ఈనెల మూడో తేదీ నుండి అందుబాటులో ఉన్నందున డౌన్లోడ్ చేసుకొని తీసుకోవాలని లేనిపక్షంలో పాఠశాల నందు కూడా హాల్ టికెట్లు ఇవ్వబడతాయని పాఠశాల పనివేళలో రావాలని తెలిపారు.

# బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెళ్ళకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 6.





భారతీయ జనతా పార్టీ46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం తా ళ్వాయిపాడు గ్రామంలో ఉన్న పార్టీ కార్యాలయం నందు ఆపార్టీ జిల్లా ఉపా ధ్యక్షు డు ఎద్దల నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా పార్టీ కార్యాలయంలో బిజెపి నాయకులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ జాతీయ సమిష్ఠత కోసం ప్రధాని నరేంద్ర మోడీ తన జీవితాన్ని దేశ ప్రజలకు అంకితం చేసి అలుపెర గ ని సేవలు చేస్తున్నట్లు అభివర్ణించారు. పేదల అభివృద్ధి, రైతుల సంక్షేమం, దేశ ప్రజల ప్రయోజనం కోసం పలు స ంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రపంచ చరిత్ర లో ఒక ఆదర్శంగా నిలు స్తున్నారని వెల్లడించారు. ఆర్థిక, పారిశ్రామిక, సామాజిక, విద్య వైద్య రంగా లలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి భారత జాతి అభ్యున్నతి కోసం కృషి చే స్తున్నట్లు పేర్కొ న్నారు. గోగుతట్టు మురళి, బాలకృష్ణ, వెంకట్, పాపయ్య, నాగరాజు, వీరయ్య, నందీశ్వరయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# “రక్త దానం” చేసిన మాజీ వాయుసేన వింగ్ కమాండర్ శ్యాం ప్రసాద్

నెల్లూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 6



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం మన ఊరు మన దేశం నినాదంలో భాగంగా విశ్రాంత వాయు సేన వింగ్ క మాండర్ మరియు జిల్లా సైనిక సంక్షేమ సంఘం అ ధ్యక్షులువి శ్యాం ప్రసాద్ రక్తదానం అందజేశారుఈ సందర్భంగా మాట్లాడుతూ మన దేశం అన్ని రంగా లలో అభివృద్ధి పథంలోనడవడం భారతదేశం ప్రజ లు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపా రు.మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ లాల్ కృష్ణ అద్వానీ మురళీ మనోహర్ జోషిలాంటి మహనీ యులు పార్టీని స్థాపించడం జరిగిందన్నారుప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో భారతదేశం అన్ని రంగాలలో అగ్రగామిగా ఉందన్నారు

# గుంపర్లపాడులోబిజెపి జెండా ఆవిష్కరణ

నెల్లూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 6



గుంపర్లపాడుగ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.బీజేపీ పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలోముఖ్య అతిధి గా బీజేపీ నాయకులు నున్నా సంతోష్ కుమార్ రెడ్డి అధ్యక్షులు వీరబ్రహ్మం జిల్లా కమిటీ సభ్యులు చెంచులు రెడ్డి సంక్రాంతి మోహన్ కిసాన్ మోర్చా నాయకులు వెంకటేశ్వర్లు రెడ్డి మైనారిటీ నాయకులు మస్తాన్ వలీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామములో పలువురు బీజేపీ పార్టీ లో చేరడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఆవిర్భావంద్వారా బడుగు బలహీన వర్గాలకు మేలు చేయాలన్న ఆలోచనే స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి తదితర ప్రముఖుల ఆశలు ఆచరణలోకి రావడం ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారుఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బిజెపి స్థానిక నేతలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# 65 వ ఉరుసు చేతి పత్రిక ఆవిష్కరించిన పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ

రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 06





రేణిగుంట మిరియాల బాబా గౌసియా ఆశ్రమం లో రాబోవు 65వ వార్షిక ఉరుసు ఉత్సవాన్ని పురస్కరి ంచుకొని ఆశ్రమ పీఠాధి పతి, ఆంధ్ర ప్రదేశ్ మషా యక్ అసోసియేషన్ తిరుప తి జిల్లా కార్యదర్శి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ ఫాతెహా నిర్వహించి, చేతి కర పత్రికను ఆశ్రమ ట్రస్టీ లతో కలిసి ఆవిష్కరించి తొలి పత్రికను ఉత్తమ బ్రా హ్మణు లైన గుడి పూజారి కి అం దచేశారు. చేతి కర పత్రిక ముద్రించిన ఉరుసు ఉత్సవ వివరాలను ఆ శ్రమ ట్రస్టీలు తెలుపుతూ 08-05-26 వ తేది గంధ మహోత్సవం, 09-05-26 వ తేది రాత్రి 8 గంటల నుండి మత సామరస్యం పై చిన్న పిల్లల కార్యక్రమం అనంతరం 10గంటల నుండి ఖవ్వాలి ప్రోగ్రాం, 10-05-23 వ తేది పేదలకు అన్నదాన కార్యక్రమం అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మషాయక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు రెహమాన్ షరీఫ్, రేణిగుంట మండల అధ్యక్షులు రైటర్ మహబూబ్ బాషా, జాఫర్ ఫ్యాన్సీ షాప్, నందా శెట్టి, బాలాజీ మిరియాల బాబా శిష్య బృందం, ఆశ్రమ సేవకులు పాల్గొన్నారు.

# గర్జించే సింహం కంటే గాయపడ్డ సింహానికి రోషం ఎక్కువఅధికారులు జర జాగ్రత్త

## కలకాలం కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందా.

## మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి..

పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 5.





గర్జించే సింహం కంటే గాయపడ్డ సింహానికి రోషం ఎక్కువగా ఉంటుందని ప్రతీకారం తీర్చుకోవడంలో అది వెనుకడుగు వేయదని కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి కూడా కూటమి నాయకుల కుట్రలకు ప్రతీకారం పదిరెట్లు అదనంగా తిరిగి చెల్లిస్తారని మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం ఆయన చిల్లకూరులోని కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి నివాసానికి మాజీ ఎమ్మెల్యే కెలివేటి సంజీవయ్యతో కలిసి చేరుకున్నారు.తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట నియోజకవర్గం, పెళ్లకూరు మండలం , చిల్లకూరు గ్రామంలో అక్రమ కేసులో అరెస్ట్ అయ్యి, జైలుకు వెళ్లిన మాజీ నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి కుటుంబ సభ్యులను సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యతో కలిసి పరామర్శించారు. సత్యనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు పెళ్లకూరు మండల పరిషత్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి సతీమణి శ్రీదేవి, కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి, ధైర్యం చెప్పారు. అధికారుల తీరు, అక్రమ కేసులు, అరెస్టులపై కాకాని మండిపడ్డారు. అయితే తప్పు చేసిన అధికారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. మాజీ శాసనసభ్యులు సంజీవయ్య లాంటి మృదు స్వభావం కలిగిన నేతలపై తప్పుడు కేసులు పెట్టడం తగదని హితవు పలికారు.గర్జించే సింహం కంటే, గాయపడ్డ సింహం ప్రమాద కరమని కాకాని హెచ్చరించారు. వైఎస్ఆర్ సీపీ వచ్చిన తర్వాత మాత్రం దెబ్బకు, దెబ్బ సిద్ధాంతం, ఎవరితోనూ సర్దుబాటు ధోరణిలో వెళ్లే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతిపక్ష నేతలే లక్ష్యంగా అక్రమ కేసులు బనాయిస్తోందని ఆరోపించారు. అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటివన్నారు. కూటమి ప్రభుత్వ అవినీతిని, అరాచకాలను ప్రశ్నించే వారిపై నాన్-బెయిలబుల్ కేసులు పెట్టి వేధింపులకు గురిచేయడం పరిపాటిగా మారిందన్నారు. జైలుకు వెళ్లినా సత్యనారాయణ రెడ్డి, శేఖర్ రెడ్డి లాంటి నాయకులు, వారి కుటుంబం సభ్యులు, అత్యంత ధైర్యంగా ఉన్నట్లు పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను పరిశీలించడానికి వెళ్లిన వారిపై రివర్స్ కేసులు పెట్టడం దుర్మార్గం అన్నారు.మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, సత్యనారాయణ రెడ్డి మరియు స్థానిక రైతులతో కలిసి ఇసుక రీచ్‌లను పరిశీలించగా, అక్కడ అనుమతి లేకుండానే మిషనరీ వాడుతున్నట్లు గుర్తించి ప్రశ్నించడం జరిగిందన్నారు.ప్రశ్నించినందుకు ప్రతీకారంగా, ఏడేళ్ల నుండి పదేళ్ల వరకు జైలు శిక్ష పడేలా కఠినమైన సెక్షన్లను కావాలనే ఈ కేసులో చేర్చి సత్య నారాయణ రెడ్డి ని అక్రమంగా ఆరెస్ట్ చేసి జైలుకు పంపినట్లు విమర్శించారు.రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే సంజీవయ్య మీద లేనిపోని సెక్షన్లు పెట్టి అక్రమంగా అరెస్టు చేసేందుకు ప్రయత్నిస్తే,హైకోర్టును ఆశ్రయించి, అసలు నమోదు చేయకూడని సెక్షన్ లు నమోదు చేశారని కోర్టుకు విన్నవించినట్లు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య వంటి మృదు స్వభావిపై అక్రమ కేసులు పెట్టడం దురదృష్టకరం, ఆయన ఎప్పుడూ ఎవరికీ హాని చేయలేదు. కూటమి ప్రభుత్వం ఎల్లకాలం అధికారంలో ఉండదు, తప్పు చేస్తున్న అధికారులు రేపు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పోలీస్ యంత్రాంగం అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా మారి అత్యుత్సాహం చూపుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఫిర్యాదులను పరిశీలించి చట్టప్రకారం సెక్షన్ లు,నమోదు చేసేవారు. కానీ ఇప్పుడు, ఏ సెక్షన్ పెడితే ఎక్కువ కాలం జైల్లో ఉంటాడో చూసి మరీ కేసులు బనాయిస్తున్నారు,ఇది మంచి పద్దతి కాదన్నారు.కూటమి ప్రభుత్వం శాశ్వతం కాదు , పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి – అక్రమ అరెస్టులతో ప్రశ్నించే ప్రతిపక్ష గొంతును నొక్కలేరు పని సూచించారు. కూటమి ప్రభుత్వ పెద్దల మాటలు నమ్మి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారుల చిట్టా సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్న వారికి 'దెబ్బకు దెబ్బ' సిద్ధాంతం ద్వారానే సమాధానం చెబుతాం అన్నారు. ఈరోజు ఏ కుటుంబ సభ్యులైతే తమ వారు జైలుకు వెళ్లారని బాధపడుతున్నారో, రేపు అధికారులతో సహా కూటమి పార్టీ నాయకులు అంతకు పది రెట్లు ఇబ్బంది పడతారని హెచ్చరించారు. తప్పు చేసిన వారందరూ జైలుకు వెళ్లడం ఖాయం అని స్పష్టం చేశారు.నెల్లూరు, ఒంగోలు, గుంటూరు ఉమ్మడి జిల్లాలలో ఒక చోట తప్పు చేసి మరో చోటికి బదిలీ అయి వెళ్లిపోతే తప్పించుకోవచ్చని కొంతమంది పోలీసు అధికారులు భావిస్తున్నారు, కానీ ఈసారి అది సాధ్యం కాదు– జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే, వైఎస్ఆర్ సీపీ నేతలను ఇబ్బంది పెట్టిన నాయకులు , ఎస్సై, సీఐ, డీఎస్పీ స్థాయి అధికారుల తోపాటు ఎస్పీ స్థాయి అధికారి అయినా సరే విచారించి తప్పు చేసినట్లు రుజువైతే వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి చెప్పిన విధంగా తప్పు చేసిన వారు సప్త సముద్రాల అవతల ఉన్నా, పదవీ విరమణ చేసినా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. తప్పుడు కేసులతో నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి, పీ.టీ వారెంట్లతో ఏళ్ల తరబడి జైళ్లలో ఉండేలా కుట్రలు చేస్తున్నారు. అక్రమ అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే ఉప్పెనలా ఎదురుదాడి చేస్తామే తప్ప, భయపడి వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించినా న్యాయస్థానాలపై తమకు నమ్మకం ఉంది చట్టపరంగానే అన్ని అక్రమ కేసులను ఎదుర్కొంటా మన్నారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు ఎవరు అధైర్యపడాల్సిన అవసరం లేదు , ప్రతి కార్యకర్తకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో అధికారంలోకి రావడం, జగన్ మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయం అనీ జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్లను తొలగించండి

## - కాలనీవాసుల అభ్యర్ధన..

మనుబోలు, స్వర్ణసాగరం :

గ్రామంలోని బీసీ కాలనీలో ఐదు సిమెంటు రోడ్లను లక్షలాది రూపాయలతో నిర్మించి ఉండగా కొంతమంది స్థానికులు ఎటువంటి అనుమతులు లేకుండా తమ ఇంటి ముందు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో ఈ మార్గం ఉన్న వెళ్లే వాహనదారులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. కొంతమంది సిమెంటు రోడ్డుపై డ్రైనేజీ పైపు ఏర్పాటు చేసి పైపు పై ఎత్తుగా సిమెంటుకంకర వేయడంతో ఈ మార్గం గుండా ప్రయాణించే కార్లు, ద్విచక్ర వాహనాలకు అడుగుభాగం తగలతుండడంతో వాహనాలు దెబ్బతింటున్నాయి. ద్విచక్ర వాహనదారులు స్పీడ్ బ్రేకర్లు దాటే సమయంలో వచ్చే కుదుపుల వల్ల అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. వెంటనే అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు తొలగించాలని కాలనీ వాసులు సోమవారం ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదికలో అధికారులకు అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ సమస్యను అధికారులు గుర్తించి పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# జీ పీ సార్.. వందేళ్లు వర్ధిల్లాలి

## దళిత సీనియర్ నేత యాగాని బెన్ని

పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 6.





ప్రముఖ పారిశ్రామికవేత్త, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కొండేపాటి గంగా ప్రసాద్ వందేళ్లు వర్ధిల్లాలని దళిత సీనియర్ నాయకులు యాగాని బెన్నీ అన్నారు. సోమవారం కొండేపాటి గంగా ప్రసాద్ జన్మదిన సందర్భంగా మండలంలోని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకొని గజమానులు వేసి, పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కొండేపాటి గంగా ప్రసాద్ నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, ఆ మహానేత నీడలో వేలకొలది కుటుంబాలు ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. ఎందరో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడమే కాకుండా పలు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కొండేపాటి ఎనలేని సేవలు అందిస్తున్నట్లు ప్రశంసించారు. ఎందరో నేతలకు రాజకీయలలో ఓనమాల నేర్పి మంచి భవిష్యత్తును అందించిన ఘనత గంగా ప్రసాద్ కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాపాడి రాజగోపాల్ రెడ్డి, వేలూరు మురళీ కృష్ణారెడ్డి, దేవా రెడ్డి నాగేంద్ర రెడ్డి, వేణు రెడ్డి, లోకేష్ నాయుడు, దువ్వూరు రాకేష్ రెడ్డి, మునేష్, భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

# మొగిలి గ్రామంలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. ఏప్రిల్ 6



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని మొగిలి గ్రామంలో బిజెపి 45వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు జగదీశ్వర నాయుడు చేతుల మీదుగా బిజెపి పార్టి జెండా ఎగురవేశారు.అదే విధంగా మొగిలి పంచాయతీలో కీలకమైన వ్యక్తులు బిజెపి పార్టి లో జగదీశ్వర నాయుడు ఆధ్వర్యంలో చేరడం జరిగింది.పార్టీలో చేరిన వారు ఎ. ఆనంద నాయుడు,జగదీశ్వర నాయుడు.సురేష్ నాయుడు,రాజేష్ నాయుడు,కె. సోమశేఖర్ నాయుడు తదితరులు చేరారు.వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా బిజెపి అధ్యక్షులు.ఈ కార్యక్రమంలో బానుప్రకాష్,విగేష్ కుమార్,గోపీప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచ్ సేవలు అభినందనీయం

కొయ్యలగూడెం స్వర్ణ సాగరం



పరింపూడి గ్రామ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి సేవలు అభినందనీయమని బీసీ చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెలగల దుర్గారావు అన్నారు కొయ్యలగూడెంలోని స్థానిక బీసీ సంఘ కార్యాలయంలో బీసీ సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ దంపతులకు సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో అవిశ్రాంతంగా గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడిన సర్పంచ్ దంపతులను అభినందిస్తున్నట్లు ఆయన తెలియజేశారు అనంతరం బీసీ నాయకులు తాడిగడప ఆంజనేయరాజు సర్పంచ్ దంపతులకు నూతన వస్త్రాలను బహూకరించారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గణనాధుని సేవలో ఏపీ రాష్ట్ర శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజా

కాణిపాకం, స్వర్ణ సాగరం ఏప్రిల్ 6



స్వామి వారి జ్ఞాపిక ను అందజేస్తున్న ఆలయ ఏఈఓ రవీంద్ర బాబు కాణిపాక స్వామి వారి సేవలో మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజా .కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యులు మరియు మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజా , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

# సుపరిపాలనకు నాంది పలుకుతున్న పీఎం నరేంద్ర

## వేడుకగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

## బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బిల్లు పవన్ కుమార్ యాదవ్

స్వర్ణ సాగరం ఓజిలి ఏప్రిల్ 06:



భారతదేశంలో అభివృద్ధి సంక్షేమ తో పీఎం నరేంద్ర మోడీ సుపరిపాలన అందిస్తున్నారని భారతీయ జనతా పార్టీ ఓజిలి మండలం పార్టీ అధ్యక్షుడు బిల్లు పవన్ కుమార్ యాదవ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని ఆర్మేనిపాడు, భట్లకనుపూరు, పెద్దపరియ, ఓజిలి గ్రామాలలో సోమవారం ఓజిలి మండలం బిజెపి అధ్యక్షులు బిల్లు పవన్ కుమార్ యాదవ్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి బిజెపి జెండాలను ఎగరవేసి అట్టహాసంగా సంబరాలు చేశారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు బిల్లు పవన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఓజిలి మండలంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను అన్ని గ్రామాలలో నిర్వహించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. దేశంలో పేదల సంక్షేమం అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ అహర్నిశలు ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని తెలియజేశారు. జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాస్‌సూచనలతో ఓజిలి మండలంలో భారతీయ జనతా పార్టీని అన్ని గ్రామాలలో బాగా బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో దేశ ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. ప్రపంచ దేశాలతో పోటీపడేలా భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత భారతీయ జనతా పార్టీ దేనని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూసేలా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశానికి సుపరిపాలన అందిస్తున్నారని కొని యాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు బిల్లు పవన్ కుమార్ యాదవ్, బిజెపి నాయకులు ఏ. వర ప్రసాద్, రవీంద్ర రాజు శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ సాయిరాం ప్రసాద్ , ఫణి కుమార్ ,రాపూరు వెంకటేశ్వర్లు గుంట మడుగు వెంకటేశ్వరరాజు, గోపాల్ అంకయ్య ,ఇంకా పలువురు ఆయా గ్రామాలలోని బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన డోర్నకల్ జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు



స్వర్ణసాగరం డోర్నకల్ ఏప్రిల్ 06

డోర్నకల్ పట్టణలోని బిషప్ గ్రౌండ్ లో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో జనవరి 21 నుంచి 23 వరకు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు నిర్వహించారు. ఈ టోర్నమెంట్ కం సెలక్షన్ లో పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ డోర్నకల్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న మహేశ్వరి మరియు నిఖిల్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి నరసింహారావు, ఫిజికల్ డైరెక్టర్ కె రవికుమార్ తెలియజేశారు. ఎంపికైన విద్యార్థినిలు ఈనెల 8, 9,10వ తారీకు ఒరిస్సా రాష్ట్రంలోని కళింగ స్టేడియంలో జరిగే టోర్నమెంట్ లో పాల్గొంటారని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బండి నరసింహారావు మాట్లాడుతూ జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయిని మరియు ఉపాధ్యాయులు అప్పి రెడ్డి, శంకర్, మంజులత, శ్రీనివాస్, రామ్ నాయక్, శశి కుమారి, వెంకటేశ్వర్లు, రమేష్, అమీనాభి, వసంత రాణి, శంకరయ్య, దమయంతి, బిచ్చు, సాయి బలి, సమిత, కమల, అనిత, సీతారాములు, శ్యామల మాలతి, వరలక్ష్మి, విద్యాసాగర్, ప్రశాంతి, విద్యార్థులను అభినందించారు.

# ఎమ్మెల్యే ఆదేశంతో నీటి సమస్యను అరికట్టే దిశలో మహబూబ్ బాషా

రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 06



వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో నీటి ఎద్దడిని నివారించేందుకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రేణిగుంట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నీటి సంరక్షణపై కీలక సూచనలు చేశారు. పట్టణంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, భూగర్భ జలాల తగ్గుదల దృష్ట్యా ప్రతి చుక్క నీరు అమూల్యమని ఎమ్మెల్యే స్పష్టం చేసినట్లు మహబూబ్ బాషా తెలిపారు. ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరిస్తూ నీటి వినియోగాన్ని నియంత్రించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మహబూబ్ బాషా మాట్లాడుతూ, నీటి వృథాను అరికట్టడం ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ముఖ్యంగా పంచాయతీ కుళాయిల ద్వారా వృథాగా పారుతున్న నీటిని వెంటనే అరికట్టాలని, ఎక్కడైనా కుళాయిలు డ్యామేజ్ అయ్యి నీరు వృథా అవుతున్నట్లయితే వెంటనే పంచాయతీ అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహబూబ్ బాషా మాట్లాడుతూ, నీటి వృథా అనేది భావితరాలపై భారంగా మారుతుందని హెచ్చరించారు. ప్రతి ఇంట్లోనూ నీటి పొదుపు చర్యలను అమలు చేయాలని, చిన్న చిన్న జాగ్రత్తలతో పెద్ద మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నీటి పొదుపు కోసం సూచనలు – పట్టణ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆయన కొన్ని ముఖ్య సూచనలు వెల్లడించారు. కుళాయిలు, పైపులలో లీకేజీలు లేకుండా చూసుకోవడం ద్వారా నీటి వృథాను తగ్గించవచ్చని చెప్పారు. కూరగాయలు, బియ్యం కడిగిన నీటిని మొక్కలకు ఉపయోగించడం ద్వారా నీటిని పునర్వినియోగం చేయాలని సూచించారు. వర్షపు నీటిని సేకరించి ఇంకుడుగుంతల ద్వారా భూమిలోకి చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే స్నానం కోసం బకెట్లు వినియోగించడం, వాహనాలు కడిగేటప్పుడు పైపుల స్థానంలో బకెట్ వాడడం వంటి అలవాట్లు పెంపొందించుకోవాలని ప్రజలకు సూచించారు. చివరిగా, నీటిని వృథా చేయడం అంటే మన భవిష్యత్తును నాశనం చేయడమే అని మహబూబ్ బాషా స్పష్టం చేస్తూ, ప్రజలందరూ కలిసి నీటి సంరక్షణకు కట్టుబడి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు

# ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

మనుబోలు, స్వర్ణసాగరం :



మండల కేంద్రంలో జాతీయ రహదారి కూడలు వద్ద బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవంసందర్భంగా మండల కేంద్రం లోని బైపాస్ కూడలిలో మనుబోలు బీజేపీ మండల అధ్యక్షులు వాసిరెడ్డి రామిరెడ్డి ఆధ్వర్యంలో జెండాని సోమవారం ఆవిష్కరించిన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాజధాని అమరావతి విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కీలక పాత్ర వహించారని రాష్ట్రంలో అభివృద్ధి పథంలో బిజెపి పార్టీ అడుగులు వేస్తుందని అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నారని ఆయన అన్నారు. బిజెపి జిల్లా నాయకులు ఈ కార్యక్రమంలొ మండల బిజెపి కృష్ణారెడ్డి వెంకయ్య యాదవ్ అల్లా భాష తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచులకు అభినందన సభ.



నాగలాపురం -స్వర్ణ సాగరం,ఏప్రిల్ 06:

నాగలాపురం: నాగలాపురం మేజర్ పంచాయతీలో ఐదేళ్ల పాలన కొనసాగించిన పంచాయతి పాలకవర్గం గురువారంతో ముగిసింది.ఈ మేరకు సోమవారం స్థానిక వ్యాపారస్తుల సంఘం కళ్యాణ మండపంలో మండల అధ్యక్షులు అపరంజిరాజు ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచులకు సన్మానం, అభినందన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యవేడు నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త నూకతోటి రాజేష్ హాజరయ్యారు.ఈ సమావేశములో సర్పంచులను ఉద్దేశించి నూకతోటి రాజేష్ మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పార్టికి చెందిన 16 మంది సర్పచులుగా కొనసాగిన నేతలందరికీ వైఎస్ఆర్సిపి పార్టిలో తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు.త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగునున్న నేపధ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికలపై దృష్టి పెట్టాలని నూకతోటి రాజేష్ కోరారు.అనంతరం రాజేష్ చేతుల మీదుగా సర్పంచులందరికీ శాలువ కప్పి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ,ఎంపీపీ,ఎంపీటీసీలు,16 పంచాయతీల సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,వైఎస్ఆర్సిపి సీనియర్ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సంగమేశ్వరునికి మహావ్యాస రుద్రాభిషేకం ,ధ్వజారోహరణం, కొడి వస్త్రముల సమర్పణ



కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 6

కోట మండలం గూడలి గ్రామంలో వెలసియున్న శ్రీ కామా క్షి దేవి సమేత శ్రీ సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు సోమవారం ఆలయ కమిటీ సభ్యు లు,తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లెమల్లు వెం కటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఆలయ ప్రధాన అర్చకులు కార్తీక్ స్వా మి చేతుల మీదుగా స్వామి అమ్మ వార్లకు మహావ్యాస రుద్రాభిషేకం ధ్వజారోహరణం కొడి వస్త్ర ముల సమర్పణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.ధ్వజ స్తంభం వద్ద ప్రధాన కార్య మైన కొడి ముద్దలను భక్తుల పైకి వేయగా ఎంతో పవిత్రంగా భావించే కొడి ముద్దల కోసం భక్తులు తమ కొంగులతో భక్తిశ్రద్ధలతో పోటీపడి స్వామి అమ్మవార్ల కొడి ముద్దలను దక్కించుకున్నారు.ఈ కా ర్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వేడం పంచాయతీలో భూమి హిత కార్యక్రమం

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్



ప్రజా సాధికారిక ట్రస్ట్, అమాక్స్ వాళ్ళ సాయంతో శ్రీకాళహస్తి మండలం, వేడం పంచాయతీలోని ఎస్సీ కాలనీలో "భూమి హిత" అనే పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం గురించి గ్రామస్థులకు వివరించారు.ఈ కా ర్యక్రమంలో గ్రామ ప్రజలు, భూమిహితు లు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్యా వరణాన్ని కాపాడుకోవడం ఎంత అవసర మో, చెట్లు పెంచడం, ప్లాస్టిక్ వాడకం తగ్గిం చడం వంటి విషయాల గురించి వాళ్లకి వివరంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రజా సాధికారిక ట్రస్ట్ అధ్యక్షులు బాలాజీ నాయక్, కోఆర్డినేటర్ వెంకమ్మ, ఆర్గనైజర్ కళ్యాణి కూడా పాల్గొన్నారు.ఈ కార్యక్ర మం ద్వారా గ్రామంలో పర్యావరణాన్ని కాపాడటానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలు పునిచ్చారు.

# పొంగుటూరులో "మీ భూమి - మీ హక్కు" కార్యక్రమం విజయవంతం

## -- 478 మంది రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ

## - ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

పొంగుటూరు స్వర్ణ సాగరం



కొయ్యలగూడెం మండలం, పొంగుటూరు గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "మీ భూమి - మీ హక్కు" కార్యక్రమం ఘనంగా, విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, ప్రభుత్వ రాజముద్రతో రూపొందించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను 478 మంది అర్హులైన రైతులకు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే గ్రామానికి చేరుకున్న సందర్భంగా స్థానిక రైతులు, ప్రజలు తీన్మార్ డప్పులతో ఘన స్వాగతం పలకడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు.రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. భూమిపై రైతులకు సంపూర్ణ హక్కు లు కల్పించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు రైతుల భూ హక్కులకు శాశ్వత రక్షణగా నిలుస్తాయని వివరించారు. ప్రతి అర్హుడైన రైతుకు ఈ పుస్తకాలు అందేలా ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ ఎమ్మెల్యే విమర్శలు గుప్పించారు. రైతుల పాస్ పుస్తకా లపై వ్యక్తిగత చిత్రాలను ముద్రించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. సర్వే రాళ్లపై వ్యక్తిగత గుర్తులను ఉపయోగించడం అనవసరమని పేర్కొన్నారు. ఇలాంటి నిర్ణయాల వల్లే ప్రజలు గత ప్రభుత్వాన్ని తిరస్కరించారని అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా మద్దతు తెలుపుతున్నారని, కూటమి ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం రోజురోజుకూ పెరుగుతోందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాములు నాయక్, తాసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో, ఏవో, కూటమి పార్టీల మండల అధ్యక్షులు తోట రవి, పారేపల్లి రామారావు, గొలిశెట్టి శ్రీనివాస్, ఏపీ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ డైరెక్టర్ పెంద్యాల రమాదేవి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల అరుణ, ఎస్టీ కమిషన్ డైరెక్టర్ కాకి లక్ష్మి, గ్రీనరీ అండ్ బ్యూటీ ఫ్లస్ డైరెక్టర్ పాదం కృష్ణ, కొయ్యలగూడెం సొసైటీ అధ్యక్షులు దుగ్గిన శ్రీనివాస్, జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దు తేజ, మాజీ ఎంపీటీసీ చింతల వెంకటరమణ, మేగలదీవి, టౌన్ ప్రెసిడెంట్లు మాదేపల్లి శ్రీనివాస్, ఆరేటి వీరపండు, అల్లం సత్తిరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయి, గంట విజయలక్ష్మి, గ్రామ కమిటీ ప్రతినిధులు ప్రగడ రమేష్, మద్దు కృష్ణ, నేలపోగుల గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

# బహుజన ఓరుగల్లు పోరు ఘర్జన సభ ను విజయవంతం చేయండి.

## ఎల్.విజయ్ కాంత్

## బియస్పి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు

స్వర్ణసాగరం డోర్నకల్ ఏప్రిల్ 06:

బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల14,న వరంగల్‌లోని కాకతీయ డిగ్రీ కాలేజీ ప్రా ంగణంలో నిర్వహించనున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఈసారి కేవలం సాంప్రదాయ వేడుకలు కాదని, బహు జనుల ఆత్మగౌరవం,రాజ్యాధికార సాధన కోసం సాగుతున్న పోరా టానికి శక్తివంతమైన ప్రారంభంగా నిలవబోతున్నాయని బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఎల్.విజయ్ కాంత్ స్పష్టం చేశారు.సోమవారం డోర్నకల్ మండల కేంద్రంలో సభకు స ంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బహుజన వర్గాలు ఇంకా ప్రాథమిక అవస రాలకే నోచుకోకుండా జీవిస్తున్న దుస్థితి కొనసాగుతుండటం పాలక వ్యవస్థల వైఫల్యానికి స్పష్టమైన నిదర్శనమని మండిపడ్డా రు.రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులు అమలులో లేకుండా కేవలం నినాదాలకే పరిమిత మవుతున్నాయని, సామాజిక న్యా యం ఇప్పటికీ సాధించాల్సిన లక్ష్య ంగానే మిగిలిపోయిందని ఆయన తీవ్రం గా విమర్శించారు. అంబ ేద్కర్ ఆశయాలను అమలు చేయా ల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వాలు బహుజ నుల అభివృద్ధిపై నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నాయని ఆరోపిం చారు. ఛలో వరంగల్ బహుజన ఓరుగల్లు పోరుఘర్జన కార్యక్రమం బహుజనుల స్వరాన్ని ఒకే వేదికపై గర్జింపజేసే చారిత్రాత్మక ఉద్యమంగా నిలుస్తుందని పేర్కొంటూ, ప్రతి గ్రామం నుంచి యువత, మహిళలు, కార్మికులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ బహుజన గర్జనను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధా న కార్యదర్శి ఎడ్ల శ్రీను, బందెల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొ న్నారు.




# వైభవంగా పోలేరమ్మ సంప్రోక్షణ మహోత్సవం.

ముత్తుకూరు.. స్వర్ణ సాగరం





మండలంలోని కృష్ణపట్నం గ్రామంలో గ్రామదేవత పోలేరమ్మ జాతర మహోత్సవంలో భాగంగా సోమవారం స్థానిక ఆలయం వద్ద నూతన ఉత్సవ విగ్రహ సంప్రోక్షణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజ కా ర్యక్రమాలు చేసి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కమిటీ స భ్యులతో పాటు ధ ర్మకర్త మండలి కార్యక్రమం ఏర్పాట్లను ప ర్యవేక్షణ చేశారు. అదేవిధంగా మంగళ వారం చండీయాగం కార్యక్రమాన్ని ని ర్వహి స్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో భక్తులు గ్రామ స్తులు త దితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సముద్ర దినోత్సవ వేడుకలు






ముత్తుకూరు..స్వర్ణ సాగరం

జాతీయ సముద్ర దినోత్సవ వేడుకలు అదాని కృష్ణపట్నం పోర్ట్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జగదీష్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్ర రంగంలో పనిచేసే వారి అమూల్యమైన సేవలను ప్రశంసిస్తూ, భవిష్యత్తు కోసం సముద్ర రంగాన్ని మరింత ఉపయోగించుకోవలసిన అవసర ముందని చెప్పారు.సముద్ర రంగం ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం మరి యు కనెక్టివిటీని బలోపేతం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ము ఖ్య అతిథి జగదీష్ పటేల్ నావికులు, కోస్ట్ గార్డ్ సిబ్బంది, కస్ట మ్స్ అధికారులు, వ్యాపార భాగస్వాములు, ఓడరేవు ఉద్యోగులు స్థా నికులతో కలిసి భద్రత, సామర్థ్యం మరియు పర్యావరణ అనుకూల పద్ధతులకు కట్టుబాట్లను పునరుద్ఘాటిస్తూ సముద్ర వారసత్వానికి కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.